Assembles Of The Living Elohim (1.Tim 3:15), India Presents.......................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం

Postal Regd. No. H/APM/01
Valid upto December 2008
Posted on 30th of Every Month Annual Subscription Rs.50/-
To,
Bro/Sis




Editor & Publisher : Bro. Isaac E. Kusuma
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : iek_personal@sancharnet.in
Phone : 08862-227613
Cell : 9849385038

VOLUME : 10 Teveth-Sebat 5767 [January 2007] Pages : 4 Issue : 109

# అపోస్తలుడైన సౌలు డేరాలు కుట్టి సువార్త చేసాడా?

అపోస్తలుడైన సౌలును మెస్సీయ ఎందుకు పిలిచాడో, ఆయన పిలువు, ఏర్పాటు ఏమిటో ఎరుగనివారు ప్రస్తుత కాలంలో బోధకులు కాకుండానే బోధకులవేషం ధరించిన దొంగలు చెప్తున్నమాటలే ఇవి. గనుక బైబిలునుండే మనం సమాధానం నెతుకుదాం !

**అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము(యషువ మెస్సీయ) భరించుటకు ఇతడు నేను ఏర్పరచు కొనిన సాధనమై యున్నాడు. ఇతడు నా నామము (యషువ మెస్సీయ) కొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదునని** అ॥కార్య 9:5,6,15,16, అ॥కార్య 22:10,14,15,17,18,21, అ॥కార్య 26:18. గనుక ఇంత గొప్ప పని కలిగిన సౌలును డేరాలు కుట్టుకొని బ్రతకమని యషువ మెస్సీయ పిలవలేదు. పరిశుద్ధగ్రంథంలో పరమతండ్రి తన సేవ నిమిత్తం ఎవరిని పిలిచినా వారిని ప్రత్యేకంగా తనకొరకే నియమించుకొని వారిని పోషించాడు.

**ఉదా:–** ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రములలో లేవీ గోత్రము ఆయన యాజకత్వ గోత్రము. వారికొరకే దశమ భాగములు మొదలుగునవి ఇచ్చాడు. సంఖ్య 18:21–24,31. దశమ భాగములు వారి స్వాస్థ్యము మరియు జీతము. అటులనే పరమ తండ్రి ఎవరిని పిలిచినా అన్నిటినీ వదిలించి తీసుకువచ్చాడు.

(1) మోషే : నిర్గమ 3,4 అద్యాయములు చదవండి.అటులనే హెబ్రీ 11:24–27 చదవండి.

(2) యెహోషువ : యెహోషువ 1:1–9

(3) బాలుడైన సమూయేలు : 1సమూయేలు 2:18–12:1–6

(4) ఎలీషా : 1.రాజులు 19:19–21

(5) దావీదు : కీర్తనలు 78:70,71

(6) ఆమోసు : ఆమోసు 7:15–17

(7) యషువ మెస్సీయ శిష్యులు : మత్తయి 4:18–22, మార్కు 10:28, లూకా 5:11,27,28

ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు, మత్తయి 6:24. కన్నతండ్రిని పాతిపెట్టి రావడానికి సమయమివ్వని (మత్తయి 8:21) మెస్సీయ, అపోస్తలుడైన సౌలును డేరాలు కుట్టుకొని బ్రతుకమని ఎలా చెప్పి ఉంటాడంటారు ?ఉద్యోగం చేసుకుంటూ నా సువార్త చెయ్యండి అని వీళ్ళనెలా పిలిచాడంటారు? అపోస్తలుడైన సౌలు వ్రాసిన మాటలే ద్యానించుదాం !

ఎవడైనను తన సొంత ఖర్చుపెట్టుకొని దండులో కొలువు చేయునా ? ద్రాక్షతోట వేసి దాని ఫలము తిననివాడెవడు? మందను కాచి మందపాలు త్రాగనివాడెవడు? 9, కళ్ళముత్రిక్కుచున్న యెద్దు మూతికి చిక్కము పెట్టవద్దు 11, మీకొరకు ఆత్మసంబంధమైనవి మేము విత్తియుండగా, మీవలన శరీర సంబంధమైన ఫలములు కోసికొనుట గొప్పకార్యమా? 13, ఆలయకృత్యములు జరిగించువారు ఆలయమువలన జీవనము చేయుచున్నారనియు, బలిపీఠము నొద్ద కనిపెట్టుకొని యుండువారు బలిపీఠముతో పాలివారైయున్నారనియు మీరెరుగరా? 14, సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని సర్వాధికారి నియమించియున్నాడు. 1 కొరింథీ 9:7–14. అలాగే మత్తయి 8:4, 23:23 కూడా చదవండి.

అపోస్తలుడైన సౌలు ఎవరెవరికి ఎలా సువార్త చేసాడో చూద్దాం !

అపోస్తలుడైన సౌలు, తన వ్రాతలను గూర్చి పేతురు చెపుచున్న మాటలను ముందు గ్రహించుము. **“మన ప్రియుడైన సౌలు కూడా తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు. అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులు, అస్థిరులైన వారును, తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు.” 2 పేతురు 3:15,16,** గనుక సౌలు మాటలను మనము చాలా జాగ్రత్తగా పరిశీలించి బోధించవలసియున్నదని గ్రహించుము. అపోస్తలుల కార్యములు 9వ అధ్యాయమునుండి 28వ అద్యాయము వరకూ చదివితే సౌలు గారి సేవ, ప్రయాణములు గూర్చి క్షుణ్ణంగా అర్థం కాగలదు.

**1. కొరింథీయులకు వ్రాసినప్పుడు............... 2.కొరింథీ 11:7.**

**2. ఎఫెసు పెద్దలతో మాట్లాడినప్పుడు.......... అ॥కార్య 20:17,33–35.**

**3. థెస్సలోనికయులకు వ్రాసినప్పుడు............ (1.థెస్స 2:9 2.థెస్స 3:8–9)**

ఇతర సమాజముల ద్వారా జీతం (దశమభాగం) తీసుకొని చేసానని తనే వ్రాస్తున్నాడు.

మాసిదోనియ సమాజములు కొరింథు పట్టణంలో ఆయనకు అక్కరలు తీర్చగా ఆయన కొరింథీయులకు సువార్త చేసాడు. గనుకనే కొరింథీయులకు వ్రాసినపుడు మీసొమ్ము ఆశించలేదు అని వ్రాసాడు. 2.కొరింథీ11:7. కొరింథీయులకు సువార్తచేసినపుడు మాసిదోనియా సహోదరులు సహాయం చేసారు (2.కొరింథీ 11:8,9) చదవండి.

ఎఫెస్సీయులకు, రోమీయులకు సువార్తచేసినవుడు ఒనేసిఫోరు(2.తిమోతి 1:16–18) సహాయం చేసి ఆదరించాడు గనుక ఎఫెస్సు పెద్దలతో మాట్లాడినపుడు మీ వెండి, బంగారములు నేను ఆశించలేదు అన్నాడు అ॥కార్య 20:17,33–35.

థెస్సలోనికయులకు సువార్తచేసినపుడు ఫిలిప్పీ సమాజంవారు (ఫిలిప్పీ 4:14–18) మాటి మాటికీ సహాయం చేసారు గనుకనే థెస్సలోనికయులతో మాట్లాడినపుడు, ఎవనియొద్దను ఉచితంగా ఆహారం పుచ్చుకోలేదని, రాత్రింబగళ్ళు కష్టముచేసి సువార్త ప్రకటించితిమని వ్రాసాడు. (1.థెస్స2:9, 2.థెస్స3:8,9).

కేంక్రేయలో ఫేబే (రోమా 16:2), మెలితే ద్వీపవాసంలో పొప్లి (అ॥కార్య 28:1–10), కొరింథులో అకుల–ప్రిస్కిల్ల(రోమా 16:4), పిలిప్పీలో లూదియ (అ॥కార్య 16:14, 15+40) ఆతిద్యములిచ్చు గాయి (రోమా 16:23) సమాజములద్వారా వచ్చు దశమభాగములు (1.కొరింథీ 9:4–12) మొదలగు సహాయములతో అపోస్తలుడైన సౌలు తన సువార్తను ప్రచురించాడు.

**ఇక డేరాలు ఎక్కడో కుట్టాడో చూద్దాం!**

వారు (అకుల,ప్రిస్కిల్ల) వృత్తికి డేరాలు కుట్టువారు. సౌలు అదేవృత్తి గలవాడు గనుక వారితో కాపురముండెను. వారు కలసి పనిచేయుచుండిరి. అ॥కార్య 18:3.

మెస్సీయ ద్వారా నిజంగా పిలవబడనివారు, ఏర్పాటుచేయబడనివారు ముఖ్యంగా ఉద్యోగాలు, వృత్తులు చేసుకుంటూ సువార్త అంటూ చొరబడిన దొంగలు చూపించే వాక్యం యిది.

వాస్తవానికి అకుల – ప్రిస్కిల్లలు చేయుచున్న పనిఏమిటి? ఇటలీ(రోము)నుండి కొరింథు వచ్చిన వీరు ఏమిచేస్తున్నారో వాక్యంలో చూద్దాం. **మెస్సీయ యషువనందు నాజతపనివారైన ప్రిస్కిల్లకును,అకులకును నావందనములు చెప్పుడి వారు నా ప్రాణముకొరకు తమ ప్రాణములు ఇచ్చుట కైనను తెగించిరి. మరియు, వారి యింట ఉన్న సమాజమునకు పందనములు చెప్పుడి. అని రోమా 16:3 సౌలు వ్రాస్తున్నాడు గాని డేరాలు కుట్టడంలో నాజతపనివారైన అని వ్రాయడంలేదు. వారి ఇంట ఒక సమాజము ఉన్నది.**

అపోస్తలులు విశ్వాసులవలె ఆరుదినములు కష్టపడి పనిచేసి ఏడవదినమున సువార్త ప్రకటించలేదు. వారు అన్ని దినములు సువార్త సేవలో ఉన్నట్లు వాక్యము ఋజువుచేయుచున్నది. అ॥కార్య 2:46,47, 15:33–35, 16:5, 17:11,17, 19:9,28:23, గనుక ఉద్యోగస్తులు చూపే ఈ వాక్యం వారి లొసుగును కప్పి పుచ్చుకోవడానికే గాని వేరే ఏమీకాదు. రాత్రింబగళ్ళు అపోస్తలులు ఏమిచేసారో కూడా చదువుతారా? అయితే చదవండి. అ॥కార్య 9:25, 16:25–34, 17:10, 20:7:7–13, 23:11,23,24,31, 27:23,27,

గనుక అన్నిదినములు, రాత్రిళ్ళు పగళ్ళు సమయమనక – అసమయమనక వారు సువార్త సేవలోనే, సువార్త ప్రయాణములలోనే నిమగ్నమై యుండగా డేరాలు కుట్టే సమయమెక్కడ? సరే పోనీ మీరన్నదే సత్యమైతే............ ఈనాడు అనేకమంది బోధకులు ఉద్యోగాలు వదిలి సేవకు ఎందుకు వస్తున్నట్లు? సర్వమూవదలి వచ్చినామని చెప్తున్న అపోస్తలుల సంగతి ఏమిటి? వెనక్కి వెళ్ళిపోయి వలవేసుకుంటున్న పేతురును మరళా మెస్సీయ వల మాన్పించుట ఏమిటి? యోహాను 21:3–20, గనుక ఆలోచించండి.

సువార్త పేరుతో దొంగచాటుగా చొరబడినవారు అపోస్తులుడైన సౌలు డేరాలు కుట్టి సువార్త చేసాడని చెపుతున్నారు. పిలుపులేని, ఏర్పాటులేని యిట్టివారు విశ్వాసం మీద ఒక్కపూటకూడా బ్రతకలేరు. అపోస్తలుడైన సౌలు పరిచర్యను పరిశీలించండి, ఆయన వ్రాసిన పత్రికలు పరిశీలించండి, ఆయన ప్రయాణములు పరిశీలించండి ఆయన పడిన కష్టములు, వేదనలు మొదలుగునవి అన్నీ పరిశీలించి, మాట్లాడితే మంచిది. అపోస్తలుడైన సౌలుతో వీరు పోల్చుకొనుటకు ఏకోశంలోనూ పనికిరారు. సువార్త చెయ్యాలంటే ఒక ప్రత్యేకమైన పిలుపు, ఏర్పాటు ఉండాలి.

మా ఏరియాలో ఒక మాస్టర్ ఉన్నాడు. అతడిని దేవుడు పాస్టర్లకు బుద్దిచెప్పడాన్కి పిలిచాడని వాగుతూ ఉంటాడు. **“నేను మాస్టర్ కమ్ పాస్టర్”** అని అంటుంటాడు. పాస్టర్లందరికీ తెలుసు ఇతడు ఒక పెద్ద దొంగని, ఒక లోఫర్ అని ఇతడిని మీటింగ్‌లకు పిలిచేవారికీ తెలుసు. అయితే సినీమాల్లో జోకరులా నవ్విస్తాడని, వేశ్యలా కవ్విస్తాడని, ప్రజలను అకర్షించడాన్కి ఇతడ్ని పిలుస్తూ ఉంటారు. ఇక ఇతడు స్టేజీ ఎక్కాడంటే హరిదాసులా ఆరుగంటలైనా వదిలిపెట్టడు. పిలిచిన వారిని తిడతాడు, వాక్యం చదివేవార్ని తిడతాడు. ఇక ఎవరు దొరికితే వార్ని విమర్శిస్తూ గాలితీస్తూ ఉంటాడు. అందరూ లోలోపల బాధపడుతూనే ఉంటారు. పిలవడం మానరు, పెట్టడం మానరు, సొమ్ములు బాగా యిచ్చి పంపడమూమానరు. వాక్యం తెలియని జనాంగం వలన ఇట్టివారు అనేకమంది బోధకులుగా చలామణి అవుతున్నారు. అపోస్తలుడైన సౌలు డేరాలు కుట్టి బ్రతికాడని, ఉచితంగా సువార్త చేసాడని చెపుతాడు (ఇతడు మాత్రం దేశ–విదేశాల్లో డబ్బు బాగానే గుంజుతున్నాడు).

ఒకసారి నేను అడిగాను “ నీవు మాస్టర్‌వైతే మాస్టర్‌నని చెప్పు, పాస్టర్ వైతే పాస్టర్‌వని చెప్పు గాని మాస్టర్ కమ్ పాస్టర్ అని చెప్పకు అది బైబిలుకి వ్యతిరేకం ” అన్నాను. ఒకవేళ పాస్టర్స్ తప్పులు, పొరపాట్లు, పాపములు చేస్తూవుంటే వారిని ఖండించడాన్కి వారికి బుద్ది చెప్పడాన్కి వేరొక సేవకుడ్ని పరమతండ్రి వాడతాడే గాని నిన్ను వాడడు అన్నాను. ఎందుకంటే నీవే పెద్ద దొంగవి, పిలుపులేని

వాడివి. స్కూలుకి సెలవు సమయాల్లో తప్ప వేరే సమయాల్లో నీవు కనిపించవే నీవు ఎలా సేవకుడవు? అని అడిగితే నోరుమూసుకున్నాడు. దావీదు తప్పుచేసినపుడు నాతాను ప్రవక్తను, గాదుప్రవక్తను లేపాడు గాని మాస్టర్ కమ్ పాస్టర్ లాంటివాడిని పంపలేదు. యాజకులు తప్పుచేస్తూవుంటే వారిని ఖండించడాన్కి, వారికి బుద్ధి చెప్పడాన్కి ప్రవక్తలను లేపాడు గాని మాస్టర్ కమ్ పాస్టర్ లాంటి వాడ్ని పంపలేదు. గనుక సొల్లు కబుర్లు చెప్పొద్దు అన్నాను.

రెండు రోజులు సెలవు పెట్టి సభలకు వస్తే మూడవరోజు స్కూలుకు వెళ్ళిపోవాలి. రాత్రికి రాత్రి ఇల్లు చేరిపోవాలి. ఇలాంటి సోదెగాళ్ళు అపోస్తలుడైన సౌలుతో పోల్చుకుంటే చాలా విడ్డూరంగానే ఉంది. అపోస్తలుడైన సౌలు ఎన్నెన్ని రోజులు, ఎన్నెన్ని వారములు, ఎన్నెన్ని నెలలు, ఎన్నెన్ని సంవత్సరములు ఎక్కడెక్కడ ఎలా గడిపాడో ఈ క్రింది రిఫరెన్సులు చూసి, నీ బ్రతుకులో ఎప్పుడైనా అలా గడిపావా?

**అపోస్తలుడైన సౌలు నిలిచిన ప్రదేశము, కాలము:**

1) దమస్కులో శిష్యులతో కొన్ని దినములు.......................................... అ॥కార్య 9:19
2) సిరియాలోని అంతియొకయలో ఒక సంవత్సరము .............................. అ॥కార్య 11:26
3) పిసిదియలోని అంతియొకయలో (ఒకవారం)................................ అ॥కార్య 13:42,44
4) కొంతకాలం గడిపి ................................................................ అ॥కార్య 15:33
5) సిరియాలోని అంతియొకయలో నిలిచి .......................................... అ॥కార్య 15:35
6) కొన్నిదినములు ఫిలిప్పీలో.......................................................... అ॥కార్య 16:12
7) ఫిలిప్పీలో చెరసాలలో ............................................................... అ॥కార్య 16:12
8) మూడు విశ్రాంతిదినములు ......................................................... అ॥కార్య 17:3,4
9) అకుల-ప్రిస్కిల్లలతో ................................................................. అ॥కార్య 18:4
10)సంవత్సరము ఆరునెలలు.......................................................... అ॥కార్య 18:11
11)రెండు సంవత్సరములు ............................................................ అ॥కార్య 19:10
12)ఆసియలో కొంతకాలము నిలిచి యుండెను ..................................... అ॥కార్య 19:22
13)మూడునెలలు .......................................................................... అ॥కార్య 20:3
14)ఆ దినములు ........................................................................... అ॥కార్య 21:5
15)అనేక దినములక్కడ ఉండగా....................................................... అ॥కార్య 21:10
16)ఆ దినములైన తరువాత ............................................................ అ॥కార్య 21:15
17)ఏడు దినములు......................................................................... అ॥కార్య 21:27
18)ఓడలో పదునాలుగవ దినమున ..................................................... అ॥కార్య 27:27
19)మెలితే ద్వీప వాసములో 3 దినములు ........................................... కార్య 28:7
20)రెండు సంవత్సరములు అద్దె ఇంట .............................................. అ॥కార్య 28:30
21). ............................................................................................ గలతీ 1:7,18, 2:1,

ఒక్కసారి ఆలోచించు. పొట్టకూటికోసం ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రజలను మోసగించడాన్కి ప్రభువు సేవ అంటే ఎలా కుదురుతుంది బడిపంతులూ? నీవు బడిపంతులువా? గుడిపంతులువా? **"ఎవడూ ఇద్దరు యజమానులకు దాసుడు కాలేడు"** గదా ? ఆనాడు బ్రతకలేక బడిపంతులన్నారు. ఈనాడు బ్రతకలేక గుడిపంతులుగా మారావా? **"అయ్యా ! తమరు మాస్టర్ గారా? పాస్టర్ గారా?"** అని కరపత్రములు వేసి పంచినా బుద్ధిరాలేదు. నీవు అపోస్తలుడైన సౌలులా ఎవరికీ ఉచితంగా సువార్త చెయ్యడం లేదు. పాస్టర్లను కుక్కలని తిడుతున్నావు. నిజమే నూటికి 99 మంది పాస్టర్లు కుక్కలే అని వాక్యమే చెపుతుంది. యెషయా 56:10,11, ప్రకటన 22:15 మరి ఆ కుక్కలు తినే కూటికే నీవు కూడా పరుగెడుతున్నావే? అప్పుడు నీవు కుక్కవు కావా? ఆ కుక్కలు ఆశపడిన దశమభాగము, కానుకలకు నీవు ఆశపడుతుంటే నీవు ఏమైనట్టు?

చూడు పంతులూ! నేను కూడా టీచర్ ట్రయినింగ్ అయ్యిన వాడిని. నీవు చెప్పే పాఠాలు నేను కూడా చెప్పగలను. ఒక పనిచెయ్యి. నీ మాస్టర్ సీటు నాకు యివ్వు, నా పాస్టర్ పోస్టు నీకు ఇస్తాను. వస్తావా? అబ్బే, నీ సీటు మాత్రం ఎవరికీ యివ్వవు. ఇచ్చావనుకో నీ పోస్ట్ (బ్రతుకు) ఊస్ట్ అయ్యిపోతాది. అవునా? ఉద్యోగస్తులైన మీరు మీ సీట్లు ఎవరికీ యివ్వరు గాని మీకు మాత్రం మా సీట్లు ఇవ్వాలి. **" నీవు మాస్టర్ కమ్ పాస్టర్వి అయ్యినపుడు నేను పాస్టర్ కమ్ మాస్టర్ను ఎందుకు కాకూడదు?"** చూడు పంతులూ! యాజకత్వమనేది పరమతండ్రి చిత్తం. యాజకులు చేసే దోషానికి యాజకులే ఉత్తరవాదులు(సంఖ్య18:1,2,7) యాజకులను ఖండించడాన్కి నీవు సరిపోవు. అది నీపనికాదు. యాజకులను డమ్మీలుగా ఉంచి నీవు ఏదో రాజ్యం ఏలుదామంటే అది జరిగే పని కాదు.

**లోకంలో రూలు చూడు:-** ఒక యస్.ఐ. తప్పుచేస్తే కానిస్టేబుల్ ఖండించడాన్కి రూలు లేదు. యస్.ఐ. పైఅధికారియైన సి.ఐ.చూసుకుంటారు. కాకపోతే డి.ఎస్.పి.చూసుకుంటారు. ఒక పౌరుడికి యస్.ఐ.ని నిలదీసే అధికారం లేదు గానీ, పై అధికారికి రిపోర్టుచేసే హక్కు ఉంది. అటులనే యాజకులపై తిరుగుబాటు ఉద్యోగస్తుడవైన నీకు లేదు. యాజకులంటే మెస్సీయ కొరకే జీవించువారు. ద్వితీ 33:8,9, రక్తసంబంధం కన్నా మెస్సీయ సంబంధం కొరకే ఎక్కువ విలువనిచ్చువారు నిర్గమ 32:26-28, అవసరమైతే మెస్సీయ కొరకు ప్రాణం అర్పించువారు లూకా 14:26,27,33 అ॥కార్య 21:13, నువ్వేంటి, ఒకగంతు బడిలోను, వేరొకగంతు గుడిలోను వేస్తూ మమ్ములను వెక్కిరించడం? నీకు నిజంగా మెస్సీయ సేవ చేయాలనే భారం ఉంటే ఉద్యోగం వదిలి రా! విశ్వాసంమీద బ్రతకడం నేర్చుకో. లేకపోతే నోరుమూసుకొని ఒకమూల కూర్చో.

(1) సమూయేలు చెయ్యవలసిన పని సౌలుచేసి ఏమయ్యాడో చదువు (1సమూ 13:8-14)

(2) యాజకత్వం కోరిన కోరాహు, దాతాను, అబీరాముల గూర్చి చదువు (సంఖ్య 16:1-32)

(3) తనపని కాని విషయమై పని కల్పించుకొని నాశనమైన ఉజ్జాను గూర్చి చదువు( 2 సమూ 6:6,7)

(4) రాజును గదా ! అని విర్రవీగి విరజిమ్ముకున్న ఉజ్జీయాను గూర్చి చదువు (2 దిన 26:16-19)

(5) దూడ యాజకులు వేషాలుగూర్చి కూడా చదువు (2 దిన 11:14,15, 13:8-10)

నీవు ప్రభుత్వ దాసుడవే గాని పరమతండ్రి దాసుడవు కావని గుర్తెరుగు.నీవు పుల్పిట్ ఎక్కడమే పెద్దతప్పు. పైగా పనికిమాలిన వాగుడు వాగడం మరీ ఘోరమైన తప్పు. యాజకులను విమర్శించడం ఇంకో తప్పు. వారి ద్వారా కానుకలు స్వీకరించడం మరీ సుద్ద తప్పు. కారు పంపమనడం, వాళ్ళ దగ్గర బోజనాలు చెయ్యడం, సదుపాయాలు అమర్చమనడం, యివన్నీ నీ తండ్రి సాతాను గాడి లక్షణాలు. అపోస్తలుడైన సౌలు ప్రయాణములు కూడా చూడు. నీ బ్రతుకులో ఎప్పుడైనా అలా చేసావా?

## అపోస్తలుడైన సౌలు మొదటి పరిచర్య ప్రయాణ ప్రదేశములు

**(సౌలు, బర్నబ, మార్కు అను మారుపేరు గల యోహాను కలసి వెళ్ళుట)**




1) **సిరియాలోని అంతియొకయ నుండి**................ అ॥కార్య 13:1-3................000 మైళ్ళు
2) సెలూకయకు....................................... అ॥కార్య 13:4....................015 మైళ్ళు
3) కుప్రలోని సలమీ.................................. అ॥కార్య 13:4,5................100 మైళ్ళు
4) కుప్రద్వీపములోని పాపు.......................... అ॥కార్య 13:6-12..............100 మైళ్ళు
5) పంపూలియ లోని పెర్గే............................ అ॥కార్య 13:13.................175 మైళ్ళు
6) పిసిదియలోని అంతియొకయ...................... అ॥కార్య13:14...................100 మైళ్ళు
7) ఈకొనియ............................................ అ॥కార్య14:1-6.................085 మైళ్ళు
8) **లుక యొనియలోని లుస్త్ర**....................... అ॥కార్య 14:6-1.................030 మైళ్ళు
9) దెర్బకు ................................................ అ॥కార్య 14:20-21...........030 మైళ్ళు
10) లుస్త్ర, ............................................... అ॥కార్య 14:21............... 030 మైళ్ళు
11 ఈకొనియ............................................. అ॥కార్య 14:21...............030 మైళ్ళు
12 పిసిదియలోనిఅంతియొకయ........................ అ॥కార్య 14:21...............085 మైళ్ళు
13) పెర్గే................................................. అ॥కార్య. 14:22................100 మైళ్ళు
14) అత్తాలియ........................................... అ॥కార్య. 14:25................020 మైళ్ళు
15) సెలూకయకు........................................ అ॥కార్య. 14:25................320 మైళ్ళు
16) సిరియాలోని అంతియొకయ ....................... అ॥కార్య. 14:26................015 మైళ్ళు

1235 మైళ్ళు

## అపోస్దలుడైన సౌలు రెండవ పరిచర్య ప్రయాణ ప్రదేశములు

**(సౌలు, సీల, తిమోతి, లూకా మధ్యలోకలసిన మరికొందరు)**

1 సిరియాలోని అంతియొకయ............ అ॥కార్య15:36...............................000 మైళ్ళు
2 కిలికియ ద్వారము........................ అ॥కార్య15:41...............................140 మైళ్ళు
3 దెర్బె.......................................... అ॥కార్య16:1-6..............................100 మైళ్ళు
4 లుస్త్ర.......................................... అ॥కార్య16:1.................................030 మైళ్ళు
5. ఈకొనియ.................................... అ॥కార్య16:2.................................030 మైళ్ళు
6. పిసిదియలోని అంతియొకయ.......... అ॥కార్య 16: .......................... ...085 మైళ్ళు
7. ప్రుగియ, గలతియ...................... అ॥కార్య 16:6...............................200 మైళ్ళు
8. త్రోయ........................................ అ॥కార్య 16:8-10...........................200 మైళ్ళు
9. సమొత్రాకేకు................................ అ॥కార్య 16:11.............................070 మైళ్ళు
10. నెయపోలి................................... అ॥కార్య 16:11.............................070 మైళ్ళు




11.ఫిలిప్పీ.................................. అ॥కార్య 16:11.........................................010 మైళ్ళు
12.అంఫిపొలి............................... అ॥కార్య 17:1...........................................030 మైళ్ళు

13.అపొల్లోనియ............................ అ॥కార్య 17:1...............................035 మైళ్ళు
14.థెస్సలోనిక.............................. అ॥కార్య 17:1..............................040 మైళ్ళు
15.బెరయ.................................. అ॥కార్య 17:10...............................050 మైళ్ళు
16.సముద్రతీరము........................... అ॥కార్య 17:14...............................020 మైళ్ళు
17.ఏథెన్సు.................................. అ॥కార్య 17:15...............................250 మైళ్ళు
18.కొరింథు................................ అ॥కార్య18:1...............................050 మైళ్ళు
19.కేంక్రెయ................................ అ॥కార్య 18:18...............................008 మైళ్ళు
20.ఎఫెన్సు............................... అ॥కార్య 18:19...............................250 మైళ్ళు
21.కైసరియ................................ అ॥కార్య 18:21...............................650 మైళ్ళు
22.యెరూషలేం.............................. అ॥కార్య 18:22...............................065 మైళ్ళు
23.సిరియాలోనిఅంతియొకయ.............. అ॥కార్య 18:22...............................320 మైళ్ళు
సముద్ర ప్రయాణం 1290 మైళ్ళు భూప్రయాణం 1413 మైళ్ళు 2703 మైళ్ళు

## అపోస్తలుడైన సౌలు మూడవ పరిచర్య ప్రయాణ ప్రదేశములు

**(సౌలు, లూకా, సోపత్రు, అరిస్తార్కు, సెకుందు, గాయి, తిమోతి, తుకికు మొ॥వారు)**




1. సిరియాలోని అంతియొకయ...................... అ॥కార్య 18:23.................000 మైళ్ళు
2. కిలికియ ద్వారము.....................................................140 మైళ్ళు
3. దెర్బె..................................................................100 మైళ్ళు
4. లుస్త్ర.................................................................030 మైళ్ళు
5. ఈకొనియ.............................................................030 మైళ్ళు
6. పిసిదియలోని అంతియొకయ...................................085 మైళ్ళు
7. గలతీయ, ఫ్రుగియ........................ అ॥కార్య 18:23.................200 మైళ్ళు
8. ఆసియాలోని ఎఫెసు........................ అ॥కార్య 19:1–20.................225 మైళ్ళు
9. త్రోయ.................................... అ॥కార్య 20:6.................150 మైళ్ళు
10. మాసిదోనియ............................... అ॥కార్య.................150 మైళ్ళు
11. గ్రీసు.................................... అ॥కార్య 20:3.................150 మైళ్ళు
12. ఫిలిప్పీ.................................. అ॥కార్య 20:6.................150 మైళ్ళు
13. త్రోయ.................................... అ॥కార్య 20:6.................140 మైళ్ళు
14. అస్సు.................................... అ॥కార్య20:14.................020 మైళ్ళు
15. మితులేనె................................. అ॥కార్య20:1.................040 మైళ్ళు
16. కోసు..................................... అ॥కార్య .................070 మైళ్ళు
17. సమొసు...............................................................070 మైళ్ళు
18. మిలెతు.................................. అ॥కార్య20:17.................050 మైళ్ళు
19. కోసు..................................................................040 మైళ్ళు
20. రోదు..................................................................085 మైళ్ళు
21. పతర..................................................................070 మైళ్ళు
22. తూరు.................................... అ॥కార్య21:3.................400 మైళ్ళు
23. తోలెమయి................................ అ॥కార్య21:7.................025 మైళ్ళు
24. కైసరియ.................................. అ॥కార్య 21:8.................030 మైళ్ళు
25. యెరూషలేం............................... అ॥కార్య21:15.................065 మైళ్ళు

సముద్ర ప్రయాణం 1190 మైళ్ళు భూప్రయాణం 1325 మైళ్ళు 2515 మైళ్ళు

## అపోస్తలుడైన సౌలు రోమా పరిచర్య ప్రయాణ ప్రదేశములు

1. యెరూషలేం................................ అ॥కార్య 21:27.................000 మైళ్ళు
2. అంతిప్రతి................................. అ॥కార్య23:3.................
3. కైసరియ................................... అ॥కార్య 23:32.................
4. సీదోను.................................... అ॥కార్య 27:3.................
5. లుకియలో ఉన్న మూర........................ అ॥కార్య 27:5.................
6. మంచిరేవులు................................ అ॥కార్య 27:8.................
7. క్రేతు..................................... అ॥కార్య 27:1.................
8. అద్రియ సముద్రములో........................ అ॥కార్య 27:27.................




9. మెలితే ద్వీపవాసము.............................. అ॥కార్య 28:1.............................
10. సురకూసై....................................... అ॥కార్య 28:12.................
11. రేగి............................................ అ॥కార్య 28:13.............................
12. పొతియొలికి...................................... అ॥కార్య 28:14.............................
13. అప్పియసంతపేట................................. అ॥కార్య 28:15.............................
14. త్రిసత్రములు..................................... అ॥కార్య 28:15.............................
15. రోము(ఇటలీ)..................................... అ॥కార్య 28:16, 27:1.............................

**రమారమి 3000 మైళ్ళు**

అపోస్తలుడైన సౌలును పరమతండ్రి పిలిచిన పనిభాగంలో ఆయన వ్రాసిన పత్రికలు చూడు. నీ బ్రతుకులో నీవు ఇన్ని పత్రికలు వ్రాసావా? వ్రాయగలవా? తన హస్తములతో ఆయన వ్రాసిన పత్రికలు, ఆయన పడిన కష్టము నీవు పడుచున్నావా? ఎందుకు దొంగమాటలు చెప్పి ప్రజలను మోసపరచుచున్నావు?

(1కొరింథీ 16:21, గలతీ 6:11, కొలస్సీ 4:18, 2 థెస&ఓస 3:17) రోమా 1&2వ కొరింథీ, గలతీ, ఎఫెస్సీ, ఫిలిప్పీ, కొలస్సీ, లవొదికయ పత్రిక (కొలస్సీ 4:16) 1&2 థెస్సలో నీక, 1&2 తిమోతి, తీతు, ఫిలెమోను హెబ్రీ, పత్రికలన్నీ తన స్వహస్తాలతో వ్రాసినవి కావా?

1. రోమా ........................................ 16 అధ్యాయాలు ........................ 103
2. 1 కొరిందీ .................................... 16 అధ్యాయాలు ........................ 437
3. 2 కొరింథీ .................................... 13 అధ్యాయాలు ........................ 257
4. గలతీ ......................................... 6 అధ్యాయాలు ........................ 149
5. ఎఫెస్సీ ........................................ 6 అధ్యాయాలు ........................ 155
6. ఫిలిప్పీ ........................................ 4 అధ్యాయాలు ........................ 103
7. కొలస్సీ ........................................ 4 అధ్యాయాలు ........................ 95
8. 1 థెస్స ........................................ 5 అధ్యాయాలు ........................ 89
9. 2 థెస్స ........................................ 3 అధ్యాయాలు ........................ 46
10. 1 తిమోతి ..................................... 6 అధ్యాయాలు ........................ 113
11. 2తిమోతి ...................................... 4 అధ్యాయాలు ........................ 83
12. తీతు ........................................... 3 అధ్యాయాలు ........................ 46
13. ఫిలేమోను ..................................... 1 అధ్యాయం ........................ 25
14. హెబ్రీ ........................................ 13 అధ్యాయాలు ........................ 303

100అధ్యాయాలు 2334 వచనములు

మెస్సీయ యాజకులారా ! ఇలాంటి పనికిమాలిన ఉద్యోగస్తులను, పిలుపు ఏర్పాటులేని అబద్ద బోధకులను పుల్ఫిట్ ఎక్కనివ్వకండి. మీరు యాజకులైయుండి, రాజకీయనాయకులను, పోలీస్ ఆఫీసర్లను, పుల్ఫిట్ ఎక్కించి పాపము చేస్తున్నారు. మీరు పరమతండ్రికి భయపడరా? మీరు నిజంగా రాజకీయనాయకులను, పోలీసు ఆఫీసర్లను, లేక ఉన్నతాధికార్లను సన్మానించాలనుకుంటే వారికొరకై ఒక ప్రత్యేకమైన స్థలం ఏర్పాటుచేసి అక్కడ సత్కరించండి అంతేగానీ పుల్ఫిట్ మీదకు వారిని ఆహ్వానించకండి. అది అభిషిక్తుడైన యావెజనులస్థలం. అన్యుడెవడూ దానిని సమీపించకూడదు. (సంఖ్య 18:7)

యాజకులారా! కేవలం మీరు స్వార్థమును అపేక్షించి వారందరినీ తీసుకొచ్చి పుల్ఫిట్ ఎక్కించి, వారిధనమును ఆశించి వారిని ప్రసంగించమంటున్నారు. యావె సేవకుడు యావె ఇచ్చు బహుమానం కొరకు ఎదురు చూడాలిగాని ఇలా అడ్డదారులు త్రొక్కి పరిశుద్ధస్థలమును అపవిత్ర పరచరాదు. (దానియేలు 11:31, లూకా 24:15)

- యిర్మియా ఉండవలసిన స్థానంలో హానన్యా ఉన్నాడు(యిర్మియా 28:15)
- లేవీయులు ఉండవలసిన చోట దూడయాజకులున్నారు (॥దిన 13:9,11:15)
- సొలోమోను ఉండవలసిన చోట అదోనియ ఉన్నాడు( 1 రాజులు 1:17,18)
- అందలముపై అబద్ధ బోధకులు – నేలపై నిజసేవకులు ఉన్నారు.(ప్రసంగి 10:6,7)
- అపోస్తలుల బోధ ఉండవలసిన చోట మూర్ఖుల బోధ ఉంది (౹౹౹ యోహాను 9)
- నిజమైన యాజకులు ఉండవలసిన చోట దుర్మార్గులు ఉన్నారు (మత్తయి 26:59)
- హక్కుదారునికి స్థానమివ్వని కబ్జాదారులు (లూకా 20:9–16)

- పుల్‌ఫిట్‌పై అబద్ద బోధకుడు జనులమధ్యలో నిజబోధకుడు (యిర్మియా 28:1-17)
- అభిషేకింపబడిన వాని స్ధానములో దురాత్మతో నింపబడినవాడు ఏలుచుండుట (1సమూ 18:10,11)
- లోపల ఉండవలసిన ఎలోహీంను బయట ఉంచుట (ప్రకటన 3:20)
- సత్కరించవలసిన వ్యక్తిని చీదరించుట/గాయపరచుట (1రాజులు 22:24) మొదలుగునవి. ఆనాడు జరిగినవి ఈనాడు అవే జరుగుచున్నవి.

మలికిపురంలో ఒక మీటింగ్‌కి పిలవబడ్డాను. అందరిలాగానే నేను వెళ్ళి వాక్య ప్రకారంగానే (లూకా 14:7-11) ఒక స్ధలంలో కూర్చున్నాను. పుల్‌ఫిట్ అంతా బోధకులతో ఆత్రుతపడుతూ సీట్లు పంచేసుకున్నారు/ఆక్రమించేసుకున్నారు. ఇక ఇతరులకు ఖాళీలులేవు. అయితే పుల్‌ఫిట్ మీద ఉన్న బోధకులలో ప్రధాన బోధకులు ఉద్యోగ బోధకులు(ఉద్యోగం చేసుకుంటూ బోధకు వచ్చినవారు).యాజకుడుగా ఉండవలసినవాడు హీనముగాను, ఆడియన్స్‌లో కూర్చోవలసినవాడు బోధకుడుగా చలామణి అవ్వడం నాకు చాలా బాధకలిగించింది. అప్పుడు నేను కూర్చున్న స్ధలంలో ప్రార్ధన చేస్తున్నాను. "నాయనా ! తండ్రీ, ఏమిటి ఈఘోరం?" అని కళ్ళుమూసుకుని అలాగే మౌనంగా ప్రార్ధనచేసుకుంటున్నాను. వెంటనే నాకు ఒక దర్శనం కలిగింది. ఆ పుల్‌ఫిట్ మీద ఉన్నవారంతా నాకు పందుల్లా కనిపించారు. వాళ్ళని పిలిచినవారు కూడా అలాంటి స్వభావం కలిగినవారేనని ఆత్మనాకు వివరించినది. అంతే కాదు "పరిశుద్దస్ధలంలో నాశనకరమైన హేయవస్తువు" అదే అని తెలియపర్చబడింది. వెంటనే నేను వచ్చేసాను. తర్వాత దాని విషయమై ఆలోచించడం మొదలుపెట్టాను. యాజకులు సహితం ప్రజలు చెప్పినట్లుగా చేయడాన్కి ఇష్టపడి వారు-వీరు కూడా చెడిపోయారని బైబిల్లో ఎక్కడో (యెహెజ్కెలు 44:5-14) చదివాను. ఆస్ధలంలో అదే నేను చూసాను. ఎందుకు యాజకులు అలా తయారయ్యారంటే అదీ వారి స్వార్ధము నిమిత్తమేనని గ్రహించాను. యాజకుడనేవాడు ద్రవ్యమును, కానుకలను, దశమ భాగములను ఆశించి యాజకుడు కాని వానిని పుల్‌ఫిట్ ఎక్కించుట యాజకుడు చేయుచున్న దోషము. ఎంత గొప్ప కానుకలను ఎవరు యిచ్చినా తండ్రి చెప్పిన వర్తమానం తప్ప వేరేదేమీ చెప్పకూడదు(II రాజులు 8:7-15) అపోస్తలులు కూడా డబ్బు ఎర చూపించిన ఎవరికీ లొంగక (అ॥కార్య 8:17-24) బెదిరించు వారికి ఒంగక (అ॥కార్య 4:18-20) బోధించారు. యాజకుని స్ధానంలో ఉండి యాజకుడు కానివానిని బోధించమనుట నీచమైన కార్యము. పరమతండ్రి సేవ చేసేవానిని పరమతండ్రి పోషిస్తాడు గనుక పనికిమాలిన వాళ్ళను పుల్‌ఫిట్ ఎక్కించి పవిత్ర స్ధానమును అపవిత్రపరచవద్దు. యాజకులు కాకుండానే యాజకుల వేషం ధరించిన దొంగ బోధకుల్లారా ! మీరు సాహసించి పుల్‌ఫిట్ ఎక్కకండి. అవి మీపనులుకావు. మనుస్సులో గర్వించి చెడిపోకండి.(II దిన 26:16-19) ఈ పనులు చేయడం వలన మీకు ఘనత రాదు గాని శాపం పొంచి చూస్తూఉంది. ఏదో ఒకరోజు మీ మీద అది దాడిచేయక తప్పదు.

మీరు బాప్తిస్మములిచ్చినా అవి చెల్లవు. ఆ ఆత్మలను మీరు నాశనమునకు నడిపిస్తున్నారన్న సంగతి మర్చిపోకండి. అటులనే మీరు విశ్వాసుల దగ్గర, బోధకుల దగ్గర దశమభాగములు, కానుకలు తీసుకోకూడదు. అలా మీరు మోసం చేసి తీసుకుంటే ఏదో ఒక రోజు దానికి సరిపడిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ఉద్యోగాలు చేస్తూ పార్ట్ టైం మినిస్ట్రీ అంటూ బోధలు చేస్తున్న మీరు కరెక్టుగా దశమభాగములు యివ్వరు.సువార్తకు ఖర్చుపెడుతున్నామని, బీదలకు ఇస్తున్నామని సాకులు చెప్పకండి. అది ఆయన సొమ్ము. ఆయన ఆలయమునకే అది చెందవలసినది. నీవు ఎవరవు దానిని ఖర్చుచేయుటకు? నీవు ఎవరవు దానిని పంచడాన్కి? నీవు ఉద్యోగం చేస్తున్నా డిపార్టుమెంటు నీనెలసరి జీతం తీసుకొని వాళ్ళకిష్టమైన రీతిలో పంచి ఖర్చుపెట్టి నీ జీతం ఇలా ఖర్చు చేసాను, అలా ఖర్చు చేసాను అని నీకు లెక్కలు చెపితే నీవు అంగీకరిస్తావా? నీవు డబ్బు(దశమభాగం) యివ్వలేకనే గదా సేవకువచ్చింది? నీమోసం మాకు తెలియదా? గనుక మోసపుమాటలు మానెయ్యి.

ఉచితంగా సువార్త చేస్తున్నానంటున్నావా? నిన్ను ఎవరు ఉచితంగా సువార్త చెయ్యమన్నారు? నీవు చేసే ఉద్యోగం కూడా ఉచితంగా చెయ్యవచ్చును గదా ! జీతం తీసుకోకుండా ఉద్యోగం చెయ్యలేవు గాని సువార్త మాత్రం ఉచితంగా చేస్తావా? ఎందుకీ దొంగమాటలు? అపోస్తలుడైన సౌలు ఉచితంగా సువార్త ఎలా చేసాడో వాక్యంలో చూపించాను గదా !

**(మీకు పరిచర్య చేయుటకై నేనితర సమాజముల వలన జీతము (దశమభాగము సంఖ్య 18:21-31) పుచ్చుకొని, వారి ధనమును దొంగిలిన వాడనైతిని. మరియు నేను మీ యొద్దనున్నపుడు నాకక్కర కలిగియుండగా నేనెవనిమీదను భారము మోపలేదు: మాసిదోనియా నుండి సహోదరులు వచ్చి నా అక్కర తీర్చిరి. ప్రతి విషయములోను నేను మీకు భారముగా ఉండకుండ జాగ్రత్తపడితిని, ఇక ముందును జాగ్రత్తపడుదును. II కొరింథీ 11:8,9)**.

తమరు మాత్రం ఎలా ఉచితంగా చేస్తారు? సమాజమునకు ఇవ్వవలసిన దశమభాగం/కానుకలు ఎగ్గొట్టేదే గదా? గనుక విపరీతమైన తెలివితేటలు ప్రదర్శించవద్దు. శాపం కొనితెచ్చుకోకండి. తెలియని విషయాలు తెలిసినట్లు చెప్పకండి.నాకు పోలీస్ ఉద్యోగం అంటే చాలా ఇష్టం. కాని హైట్,వైట్ సరిపోదు. ట్రయినింగ్ కూడా అవ్వలేదు. లోపల ఉన్న నాకోరిక మేరకు నేనే పోలీస్ డ్రస్ కుట్టించుకుని, టోపీ పెట్టుకుని, సేమ్ పోలీసు మాదిరిగానే తయారయ్యి ఏదో ఒక రోడ్ సెంటర్ చూసుకొని ట్రాఫిక్ సిగ్నల్స్ ఇస్తూ డిపార్టుమెంటుకి ఎంతో చక్కగా ఉపయోగపడుతున్నాననుకోండి, ఆడిపార్టుమెంటు నన్ను మెచ్చి నేను చేసే సేవలకి మెడల్ ఇస్తుందా లేక మెడపట్టి సెల్‌లో వేస్తుందా? ఏమి! నేనేమీ పొరపాటు చెయ్యడంలేదే? జీతం తీసుకోవడంలేదు. ఎంతో కష్టపడి డిపార్టుమెంటుకి సేవ చేస్తున్నాను గదా? అంటే ఎలాగుంటుంది? మీ పరిస్ధితికూడా అంతే. నిన్ను ఎవడు పిలిచాడు? ఎవడు పంపాడు? ఎందుకు బోధిస్తున్నావు? ఏమి బోధిస్తున్నావు? ఎందుకు బాప్తిస్మములు ఇస్తున్నావు? ఎందుకు చీరలు, బట్టలు పంచుతున్నావు? ఎందుకు మీటింగ్స్ పెడుతున్నావు? ఇవన్నీ చేయడాన్కి నీకు సొమ్ములెక్కడివి? ఎవరివి? మీరంతా అక్రమముగా ఎలోహీం ద్రాక్షతోటలో చొరబడి ద్రాక్షతోటలను చెరుపుతున్న గుంటనక్కలు. క్రమంగా జరిగే పనులన్నింటికీ అక్రమస్తులు మీరు. మీ వలనే అనేక సమాజములు నాశనమైపోతున్నవి. అనేకమందికి సరియైన వాక్యం తెలియడం లేదు. యాజకుడికీ - యాజకుడు కానివానికీ తేడా తెలియకుండా పోతుంది. ప్రతీవాడూ సేవకుడేనా? ప్రతీవాడూ మాస్టరేనా? ప్రతీవాడూ పోలీస్??? ఈ పాస్టర్ పోస్ట్ ఒకటేనా అంత చులకనైనది? మీ పోస్ట్లు మాత్రమే విలువైనవా? ఎవడుబడితే వాడు పాస్టర్ (బోధకుని) పనికి రావచ్చునా? దీనికి ఒక అర్హత/నియమము లేదా? ఎందుకు మీరిలా దొంగల్లా చొరబడుచూ సమాజములను పాడుచేయుచున్నారు? ఇది మీపని కాదు. తెలియని విషయములు తెలిసినట్లు చెప్పకండి.పరమతండ్రి ద్వారా శాపమునకు గురికాకండి.

నీవు అపోస్తలుడైన సౌలుతో పోల్చుకోవడానికి సౌలులా నీవేమైనా సబ్బాతును (అ॥కార్య 17:2) పాటిస్తున్నావా? లేక సబ్బాతు సంఘాలలో వాక్యం చెప్పగలవా? సౌలులా నీకేమైనా ధర్మశాస్రం గూర్చి తెలుసా? సౌలులా సర్వస్వమూ తండ్రి సేవకొరకు ఖర్చు చేయగలవా? సౌలులా వాదించగలవా? సౌలులా దెబ్బలు తినగలవా? సౌలులా మాట్లాడగలవా? సౌలులా మెస్సీయ కొరకు చావగలవా? ఏవిషయంలో నీవు సౌలుతో పోల్చుకోగలవు? సౌలు చేసిన ప్రయాణములు చూడు. నీ బ్రతుకులో ఎప్పుడైనా యిలాంటి ప్రయాణములు నీవు చేసినావా? చేయగలవా? సౌలులా పండుగలు ఆచరించగలవా? సౌలులా సవాల్ చెయ్యగలవా? ఎలా నీవు సౌలుతో పోల్చుకుంటున్నావు? (సౌలులా మెస్సీయ కొరకు చెరసాలలో ఉండగలవా?) సౌలు ధర్మశాస్త్రం ప్రవీణుడయితే నీవు ధర్మశాస్త్రమే లేదు, కొట్టివేయబడిందని బోధిస్తున్నావు. సౌలు మాదిరిగాని, సౌలు బోధ గాని నీకు తెలియదే? నీవు ఎలా సౌలును అనుకరిస్తున్నట్లు? ఆయన అసలు పేరు సౌలు అయితే నీవు పౌలు అని పలుకుతున్నావు. నీకు ఒరిజినల్ బైబిలు తెలియదు. ఆది అపోస్తలుల బోధ అంతకన్న తెలియదు గాని, ప్రజలను మోసగించడాన్కి సౌలు డేరాలు కుట్టి సువార్త చేసాడని అబద్దములు బోధించుచూ నీవు నాశనమునకు పోవడమేకాకుండా నీతో అనేక మందిని నాశనమునకు నడిపిస్తున్నావు. నేడైనా నీవు కళ్ళు తెరుచుకొని అపోస్తలుడైన సౌలును గూర్చి క్షుణ్ణంగా తెలుసుకో. తెలియలేని విషయములను తెలిసినట్లుగా చెప్పి ప్రజలను మోసగించకు. యాజకత్వమనేది నీపనికాదు. నిన్ను పరమతండ్రి పిలవలేదు. పంపలేదు.

క్రైస్తవ విశ్వాసులారా! మీరు యరోబాములా అసలైన యాజకున్ని త్రోసివేసి, దూడ యాజకులకొరకు ప్రాకులాడకండి. నిజమైన యాజకులు బాధలుపడుచూ (నెహెమ్యా 13:10) సత్యమును ప్రకటించు చుండగా, అట్టివారిని మీరు గౌరవించనూ లేరు. అట్టివారికి మీ సహాయము అందించనూలేరు గాని ఇలాంటి సోదెగాళ్ళ బోధలకు సొమ్ములు బాగానే ఇస్తూ నాశనమునకు నడుస్తున్నారు. ఎవడు యాజకుడో ఎవడు ఆయన సేవకుడో కూడా తెలియని మీరు ఎందుకు అలా నాశనము అవుతున్నారో నాకే అర్ధం కాదు. పొగడ్తలకు పొంగిపోయి, సొల్లు కబుర్లకి సంతోషపడిపోయి మీ సొమ్ములు నాశనం చేసుకుంటున్నారు. మీలో కొంతమంది దశమభాగములే నిజమైన యాజకులకు యివ్వరు. మోసగాళ్ళకైతే లక్షలు కుమ్మరించగలరు, భూములు స్వాధీనం చేయగలరు, వాహనములు కొని యివ్వగలరు, ఏమైనా చేయగలరు. కాని బైబిలు ఏమి చెప్తుందో మత్తయి 25:41-46 వరకూ చదివి తెల్సుకోండి. ఎవరికి ఏమి చెందాలో అవి వారికే చెందాలి. అప్పుడే మీరు చేసే భక్తి నిజమైనది అవుతుంది. లేని పక్షమున మీరు యిచ్చిన కానుకలు మీకు ఉరి(న్యాయాది 8:24-27) అవ్వుతుంది. తీసుకున్న వాళ్ళు నాశనం అవుతారు (2రాజులు 5:26,27) ఆఖరున మీ భక్తి హోషేయ 6:4 వలె ఉంటుంది. సమయముండగానే మీరు దొంగ బోధకులెవరో నిజమైన వారెవరో ఆత్మజ్ఞానంతో వివేచించి తెల్సుకోండి.సౌలు డేరాలు కుట్టి సువార్త చేసాడని చెప్పే సోదెగాళ్ళకు దూరంగా ఉండి, సత్యమైన సువార్తను చేయు ఆయన సేవకులను గుర్తించి వారి ద్వారా సత్యము తెల్సుకొని, బాప్తిస్మం పొంది, నిజమైన సహావాసంలో పాలిబాగస్తులుకండి. పరమతండ్రి మిమ్ములను దీవించుగాక.



**ఆదిఅపోస్తలుల బాప్తీస్మము అనుసరించి యషువ మెస్సీయ నామములో (అ.కార్య. 2:38) బాప్తీస్మము ఇచ్చుట, సహో॥ రమేష్ (రావిగూడెం, భద్రాచలం) మరియు శేఖర్ ప్రార్ధించుట.**

## గమనిక

**ప్రియ విశ్వాసులారా! ఈ పత్రిక సంవత్సర చందా 50/- రూ॥లు గనుక అందరూ చందా చెల్లించి పత్రిక పరిచర్యలో సహకరించవలసినదిగా కోరుచున్నాము.**

**ధర్మశాస్త్రములోని 613 ఆజ్ఞలు గల పుస్తకం ప్రస్తుతం అందుబాటులో ఉంది. దానికి 25/- రూ॥లు చెల్లించి పొందుకొనవలసినదిగా కోరుచున్నాము.**

**- ఎడిటర్**

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma © . All Rights reserved